# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 15 సంచిక : 23 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 21-12-2025 పేజీలు : 12 వెల రూ.3/




## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి



హైదరాబాద్,డిసెంబర్ 20 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ మిగతా2లో...



## పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

- చొరబాటుదారులకు అండగా మమత
- విరుచుకు పడ్డ ప్రధాని మోడీ

కోల్‌కతా, 20 :తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటు దారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం మిగతా2లో...

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
- ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ



హైదరాబాద్,డిసెంబర్ 20 : ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా మిగతా2లో...

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...



- కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు
- తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్ 20 : ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని మిగతా2లో...

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

- కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



న్యూఢిల్లీ,డిసెంబర్ 20 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్దకాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సోనియా మిగతా2లో...




## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

- జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే
- లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, 20 : పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల మిగతా2లో...

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్



హైదరాబాద్, 20 : తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల మిగతా2లో...

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

- అప్రమత్తంగా ఉండాల్సిందే
- ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్



హైదరాబాద్,డిసెంబర్ 20 : ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ’బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడు తున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. మిగతా2లో...

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

- 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబర్ 20 : పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం మిగతా2లో...

# పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. బీఆర్‌ఎస్ హయాంలో్గ ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, ప్లలె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్‌ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్‌ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్‌ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై పోరుకు బీఆర్‌ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్‌ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్‌ఎస్‌ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్‌ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టం÷–ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్‌ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్‌ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

**ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**

**ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు**




**హైదరాబాద్,డిసెంబర్ 20 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు.వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.

మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి.

ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.
3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా...
ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.
అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశారు.సరిగ్గా 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ దక్కిందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు.గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరును తొలగించడమేగాక పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

**విశాఖపట్నం,డిసెంబర్ 20 :**భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయిా కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను కొనియాడారు.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

(మొదటి పేజీ తరువాయి)

భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ్గ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఎంపీడీవో పై ఎమ్మెల్యే ఆగ్రహం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 19 :**

ఒక స్థలం విషయంలో బండి ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి పరిష్కారం చూపనందుకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో మెతక వైఖరిని ప్రదర్శించే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్థల విషయంలో సత్వర పరిష్కారం చేయనందుకు ఎంపీడీవో ఎమ్మెల్యే ఆగ్రహానికి గురయ్యారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామంలో గజ్జల చిన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి చాలా కాలం నుండి గ్రామ కంఠానికి సంబంధించి న స్థలాన్ని ఆక్రమించుకొని హోటల్ ను నిర్వహిస్తూ ఉన్నాడు. గతంలో ఈ స్థలంలో పోస్ట్ ఆఫీస్ ను నిర్వహిస్తూ ఉండేవారు. ఖాళీగా ఉన్న స్థలాన్ని వెంకటేశ్వర్లు ఆక్రమించుకున్నాడని కొందరు గ్రామ స్థాయి నాయకులు రెండు నెలల క్రితం మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన తర్వాత మరో మారు కూడా స్థలాక్రమణ విషయంపై ఎంపీడీవోను ప్రశ్నించినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలో ఎంపీడీవో గాయత్రి అలసత్వాన్ని ప్రదర్శించడంతో గ్రామస్థాయి నాయకులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా వెంటనే ఎంపీడీవో గాయత్రీ తో చరవాణి ద్వారా మాట్లాడి స్థలాక్రమణ విషయంపై ప్రశ్నించారు. స్థలాక్రమణ విషయంపై చూస్తాను సార్ అని ఎంపీడీవో సమాధానం ఇవ్వడంతో ఎమ్మెల్యే కు ఆగ్రహం కలిగింది. నాయకులు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని, ఎమ్మెల్యేగా తాను అడిగితేనే చూస్తాను సార్ అని చెప్పడం అన్న విషయాన్ని గమనిస్తే, మీరు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఏమాత్రం పని చేస్తున్నారో ఇట్లే అర్థం అయిపోతుందని ఎమ్మెల్యే ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. సమస్యలను పరిష్కరించడం చేతకాకపోతే ఇక్కడి నుండి వెళ్లిపోండి అని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే బుడ్డా ఆగ్రహించిన తర్వాత ఎంపీడీవో పనితీరులో కదలిక వచ్చింది. శనివారం ఎంపీడీవో గాయత్రి గ్రామ విస్తరణ అధికారి పురుషోత్తం కడమల కాలువ గ్రామానికి చేరుకున్నారు. స్థల వివాద విషయంలో పోలీస్ బందోబస్తు కావాలన్న ఎంపీడీవో అభ్యర్థన మేరకు ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కూడా కడమ ల కాలువ గ్రామానికి చేరుకున్నారు. ఎంపీడీవో దగ్గరుండి ఆక్రమణ గులైన హోటల్ దుకాణాన్ని సీజ్ చేయించారు. గ్రామంలో టీ దుకాణాన్ని సీజ్ చేయించారని తెలుసుకున్న మరో వర్గం వారు అక్కడికి చేరుకున్నట్లుగా తెలుస్తోంది. గ్రామంలో చాలాచోట్ల గ్రామకంఠం స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని ఈ విషయంలో గతంలో కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆరో పించారు. ఆక్రమణల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు అంటూ ఇన్చార్జి కార్యదర్శి పై వాదనకు దిగారు. దీంతో సదర్ కార్యదర్శి తన ఇన్చార్జి నుండి తప్పించమని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినట్లుగా తెలుస్తోంది. అయితే ఎంపీడీవో గాయత్రి సిబ్బంది పట్ల కూడా కసురుకుంటున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శుల పనితీరును కూడా తప్పుపడుతూ చిన్న చిన్న విషయాలకు కూడా చివాట్లు పెడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## తుమ్మలచెరువు పై సర్వే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 19:**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని తుమ్మలచెరువు సంబంధించి శనివారం సర్వే ప్రారంభించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్ సింగ్, గ్రామ సర్వేయర్లు శ్రీధర్ జాషువా అక్రమ్ సురేంద్రలు ఈ సర్వేలో పాల్గొన్నారు. నవంబర్ నెలలో మొంత తుఫాను ప్రభావం కారణంగా నారాయణపురం గ్రామం నీటి మునుకకు గురైంది. నారాయణపురం గ్రామం తో పాటు చిన్నదేవలాపురం గ్రామం కూడా నీటి మునుకకు గురైంది. గ్రామానికి సమీపంలో ఉన్న మంగళేటి కాలువను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని పంటలు సాగు చేస్తూ ఉన్నారు. దీనివల్ల కాలువ కు చించుకొనిపోయి తుఫాను ప్రభావం కారణంగా గ్రామం నీటి మునకకు గురైంది. దీనితోపాటు నారాయణపురం గ్రామంలోని తుమ్మలచెరువు కూడా ఆక్రమణలకు గురి కావడంతో ఈ గ్రామం కూడా నీటి ప్రవాహం కారణంగా మునకకు గురైంది. ఈ విషయంపై అప్పట్లో రెండు గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శించడానికి వచ్చిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి, జిల్లా జాయింట్ కలెక్టర్ కు గ్రామస్తులు ఆక్రమణల విషయాన్ని వారి దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆక్రమణలకు త్వరలో పరిష్కార మార్గం చూపుతామని రెండు గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంగళేటి కాలువ ప్రక్కన ఆక్రమణలను గుర్తించేందుకు ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి తాసిల్దార్ పద్మావతమ్మ డిసెంబర్ 4వ తేదీన రెండు గ్రామాలను సందర్శించారు. ఆక్రమణల స్థలాల్లో వరి పంటలు వేశారని కోతలు అయిపోయిన తర్వాత సర్వే చేయించడం జరుగుతుందని అధికారులు అప్పట్లో పేర్కొన్నారు. ప్రస్తుతం వరి కోతలు పూర్తి అవ్వడంతో మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు గ్రామ సర్వేలతో సర్వేను నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దాదాపు 32 ఎకరాల విస్తీర్ణం ఉన్న తుమ్మలచెరువు లో 20 ఎకరాల మేరకు ఆక్రమణకు గురైనట్లుగా తెలుస్తోంది. అయితే తుమ్మల చెరువులో సర్వే నిర్వహిస్తున్నామని ఎందుకు సంబంధించి సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ ఏఈ అర్జున్

# కలెక్టరేట్‌లో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

**అర్జీల స్థితిగతుల కోసం 1100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 22వ తేదీ (సోమవారం) ఉదయం 9:30 గంటలకు కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించిన ముఖ్యాంశాలు:

అన్ని స్థాయిల్లో నిర్వహణ: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు మరియు డివిజన్ స్థాయి కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు తమ సమస్యలపై వినతులు




సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. హెల్ప్‌లైన్ నంబర్ 1100: గతంలో సమర్పించిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా వాటి స్థితిగతులు (%హ్ఫ్‌బం%) తెలుసుకోవాలన్నా ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి వివరాలు పొందవచ్చు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: అర్జీదారులు తమ ఫిర్యాదులను స్వయంగా హాజరై ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అధికారులు కోరారు.

# అర్జీల స్థితిగతుల కోసం 1100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**
**జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 22వ తేదీ (సోమవారం) ఉదయం 9:30 గంటలకు కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (%గాబఎశ్రీఱఎ +తీఱవఎఖఱఎఎవ =వఎతీవంయిశ్రీ ూఎర్‌వఎ%) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించిన ముఖ్యాంశాలు:**
**లి అన్ని స్థాయిల్లో నిర్వహణ: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు మరియు డివిజన్ స్థాయి కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు తమ సమస్యలపై వినతులు సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**



**లి హెల్ప్‌లైన్ నంబర్ 1100: గతంలో సమర్పించిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా వాటి స్థితిగతులు (%హ్ఫ్‌బం%) తెలుసుకోవాలన్నా ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి వివరాలు పొందవచ్చు.**
**లి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: అర్జీదారులు తమ ఫిర్యాదులను స్వయంగా హాజరై ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్**



**%వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.**
**సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అధికారులు కోరారు.**

# రాయలసీమ-ప్రకాశం జిల్లాల అభివృద్ధికి స్పష్టత అవసరం.

**హార్టికల్చర్ మిషన్ అమలుపై అనుమానాలు నివృత్తి చేయాలి.**
**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి హార్టికల్చర్ మిషన్ కింద నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కోరడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు.

శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ

హార్టికల్చర్ హబ్ ద్వారా చేపట్టే మౌలిక సదుపాయాల నిర్మాణాలు రైతుల జీవనాన్ని మార్చగలవన్న ముఖ్యమంత్రి ప్రకటన రాయలసీమ ప్రజల్లో ఆశలు రేకెత్తించిందని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌ల అభివృద్ధికి, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికి, ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. ఇది హార్టికల్చర్ మిషన్ అమలుపై



రాయలసీమ వాసుల్లో అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉందని ముఖ్యమంత్రి కేంద్రానికి నివేదించడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత అభివృద్ధి ప్రణాళికల్లో జరిగిన లోపాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారిందన్న భావన బలపడుతోందనీ ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా రాయలసీమలో ఇప్పటికే నిర్మిత ప్రాజెక్టులతో పంటపొలాలకు నీటి కనెక్టివిటీకి స్వల్ప నిధులు కూడా కేటాయించలేని పరిస్థితి నెలకొందని వివరించారు. అలగనూరు రిజర్వాయర్, అన్నమయ్య ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టుల పునరుద్ధరణకు అనేక సంవత్సరాలుగా నిధులు కేటాయించకపోవడం, అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన నిధుల కేటాయింపులో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని ఇది అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితి 'పులి మీద సవారీ' చేసినట్టుగా మారుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒక శ్వేతపత్రంను వెంటనే విడుదల చేయాలని బొజ్జా ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందుకు తీసుకురావాలనీ..అలాగే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో జరిగిన తప్పులను సకాలంలో సరిదిద్దకపోతే రాయలసీమ మరింత నష్టపోయే ప్రమాదం ఉందనీ.. అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం మేల్కొని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా దృఢ నిర్ణయాలు తీసుకోవాలని దశరథరామిరెడ్డి సూచిస్తూ, ముఖ్యమంత్రి కి ఒక విజ్ఞాపన పత్రాన్ని పంపించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, ఏరువ రామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, మనోజ్ కుమార్ రెడ్డి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రుణాల కోసం చలో కలెక్టరేట్

పోరుమామిళ్లడిసెంబర్ 20. (పల్లె వెలుగు

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు
చేయకపోతే ఉద్యమం తప్పదు
...డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు
ఇమ్మానియేలు హెచ్చరిక....

దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలకు ఎన్డీఏ కూటమి అనే చెదలు పట్టిందని దీనివలన దళితులు అభివృద్ధి కుంటూ పడటంతో పాటు దళిత గిరిజనులపై దాడులు అధికమయ్యాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానుయేలు ప్రభుత్వాన్ని .గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. శనివారం నాడు అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశంలో ఇమ్మానియేలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో దళితుల స్థితిగతులు ఆగమ్య గోచరంగా ఉన్నాయని, ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ దళితుల పై



దాడులు హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయని, దేశంలో దళితులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బ్రతికే స్థితి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని, రక్షించాల్సిన వ్యవస్థ కూడా అగ్రవర్ణ పెత్తముదారులకే కొమ్ముకాసి దళితులకు న్యాయం చేయడంలో పక్షపాతం చూపుతున్నారని వాటిని ఎదుర్కోవాలంటే దళితులందరూ ఏకమై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నాడు. దళితులు పోరాటాలు చేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించుకుంటే ఆ చట్టాన్ని కూడా తుంగలో తొక్కి నారని,దళితులకు రుణాలు దక్కాలంటే పోరాటమే శరణ్యమని ఈనెల 29 న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చాడు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి పోరుమామిళ్ల మండల కమిటీ ఎంపిక చేయడం జరిగింది . మండలఅధ్యక్షులుగా వీర పోగురవి, ప్రధాన కార్యదర్శిగా బాల ఓబయ్య తో పాటు 12 మందితో కమిటీ ఎంపిక చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ బద్వేలు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాగిపోగు ప్రసాద్, గూడూరు పెంచలయ్య, సిపిఐ పోరమామిళ్ల మండల సహాయ కార్యదర్శి కేశవ, బి కోడూరు మండల కార్యదర్శి ప్రసాదు, కాశి నాయన మండల కార్యదర్శి చెన్నయ్య, ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్ .ఎస్ రాయప్ప .మానవ హక్కుల సంఘం అధ్యక్షులు.ముత్యాల ప్రసాద్ రావు. .తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రంగా మనపాఠశాల

దొర్నిపాడు డిసెంబర్ 20 పల్లె వెలుగు న్యూస్



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఇక నుంచి ప్రతి ఒక్క విద్యార్థి మన పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీఓ శివప్రసాద్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన దొర్నిపాడు జెడ్పి పాఠశాల హెచ్ఎ చెన్నకేశ్వరి ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం మానవాహారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, అదేవిధంగా విద్యార్థులు కూడా శుభ్రత పాటించాలి అన్నారు,కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ హెచ్ డబ్ల్యూఓ చిన్నరాముడు. హెచ్ఎం చెన్నకేశ్వరి. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగార్జున విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దొర్నిపాడుఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్





దొర్నిపాడు మండల ఎస్ఐగా జి జి,శ్రీకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆరు నెలల నుంచి రెగ్యులర్ ఎస్ఐ లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలుఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024 బ్యాచ్కు చెందిన ఎస్ఐ శ్రీకాంత్ అన్నమయ్య జిల్లా, మదనపల్లె వాసి. సాధరణ రైతుకుటుంబంలో పుట్టిపెరిగిన ఆయన 19 ఏళ్లలోనే రైల్వేలో ఉద్యోగం పొందారు. అనంతరం ఎస్ఐకావాలనే లక్ష్యంతో ఉద్యోగం చేస్తూ ఆన్లైన్ క్లాస్ల ద్వారా ఎస్ఐ ఉద్యోగం పొందాడు. మొదిటి పోస్టింగ్ దొర్నిపాడు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోశాంతి భద్రతల పరిరక్షణే తన ముందున్న లక్ష్యం అన్నారు. మట్కా, జూదం బెల్ట్ షాపులువంటిఅసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్నారు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, గుర్తుతెలియని అపరిచిత వ్యక్తుల నుండిమీ మొబైల్ లకువచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు మాకు తెలియజేయాలన్నారు, అనంతరం మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందినప్రజాప్రతినిధులు ఎస్సైని కలసిఅభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...



పోరుమామిళ్ల డిసెంబర్ 20 ( పల్లె వెలుగు):

పోరుమామిళ్ల కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు. శ్రీశ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా గారి శతజయంతి వేడుకల సందర్భంగా కృష్ణ శారద డిగ్రీ కళాశాల లో వ్యాసరచన పోటీ లు. శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి . బి. అఖిల సౌజన్య. రెండవ బహుమతి కె గురు మహేశ్వరి. మూడవ బహుమతి .షేక్ నజీమున్నిసా. మెమెండో. ప్రశంసా పత్రం. కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ. శ్రీ పుట్టపర్తి సాయిబాబా గారు భగవంతుని స్వరూపమని ఆయన. వైద్యం. విద్య. తాగునీటి సమస్యపై రెండు తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల అవసరాలకు ఇబ్బందులు పడకుండా చేయడం జరిగిందని. సామాన్య ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యి చనిపోతుంటే .వారికి ప్రత్యేక ఆసుపత్రులను నిర్మించి ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు. మరియు ఇతర ఆపరేషన్లు. చేసి ప్రాణాలను కాపాడడం జరిగింది అని. విద్య కోసం అనేక మెడికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలను మరియు స్కూళ్లను . ఏర్పాటు చేసి పేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పించా రూ అని. భారతదేశంలోనే కాక ప్రపంచంలో నీ.120 దేశాల్లో లక్షలాదిమంది ఆయన భక్తులు ఉన్నారని. దేశ ప్రధానులు. రాష్ట్ర ప్రతులు. ముఖ్యమంత్రులు. ఇతర దేశ ది. నేతలు. అధ్యక్షులు ఎంతోమంది సాయిబాబా గారిని. దర్శించుకుంటున్నారని. ఆయన మహిమల వల్ల ఎంతోమంది ప్రయోజకులయ్యారని. ఆయన ఆశీస్సులు పొందిన వారికి మంచి జరుగుతుందనే నమ్మకంతో కోట్లాదిమంది భక్తుల విశ్వాసం అని నాగార్జున రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ప్రభాకర్. యోగేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి. అమర్నాథ్ రెడ్డి. పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళా ఆత్మహత్య

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన ఉషారాణి (30) అనే మహిళ అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఉషారాణి అనారోగ్యం కారణంగా సౌభాగ్య పౌడర్ తాగిందని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ కోలుక లేక మృతి చెందారన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ అవసరం

- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ పిలుపు

- 'స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర'లో భాగంగా అవగాహన సదస్సు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో






విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శనివారం 'స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "పర్యావరణం - అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

కీలక అంశాలు:ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ భవిష్యత్తులో స్వచ్ఛమైన నగరం, ఆరోగ్యకరమైన సమాజం మరియు సుస్థిర అభివృద్ధి సాధ్యం కావాలంటే చిన్న వయస్సు నుండే పర్యావరణంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. సదస్సులో ఆయన ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు:

లి వ్యర్థాల నిర్వహణ: తడి-పొడి చెత్తను వేరు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

లి నీటి సంరక్షణ: వర్షపు నీటి సంగ్రహణ (%=ఖఱఅఞ్‌వతీ ఖతీజవర్‌ఱఅస్త్ర%) మరియు నీటి శుద్ధి కేంద్రాల ప్రాధాన్యతను గుర్తించాలి.

లి హరిత ఇంధనం: పర్యావరణానికి మేలు చేసే హరిత ఇంధన వినియోగం మరియు వస్తువుల పునర్వినియోగం అలవాటు చేసుకోవాలి.

ప్రతి నెలా అవగాహన:

ప్రతి నెల మూడో శనివారం 'స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర' లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ మల్లికా బేగం, మున్సిపల్ కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

మండల వ్యవసాయ ద అధికారి నాగేశ్వర్ రెడ్డి.

మహానంది, పల్లె వెలుగు




రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఏవో మాట్లాడుతూ.. నేలలో సూక్ష్మ పోషకాల శాతం తక్కువగా ఉందని, రైతులు సేంద్రీయ,పచ్చి రొట్టె ఎరువులు వాడుట ద్వారా నేలలో సూక్ష్మ దాతు లోపాలను నివారించుకోవచ్చు అన్నారు.చౌడు ఎక్కువగా ఉన్న నేలలను జిప్సం, పచ్చి రొట్టె ఎరువులు నిరంతరాయంగా వాడుట ద్వారా బాగు చేసుకోవచ్చని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా నేలలో స్థూల, సూక్ష్మ పోషకాలు శాతాన్ని తెలుసుకోవచ్చు నని , తద్వారా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడటం ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవడంతో పాటు నేల, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు అన్నారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులను ఆచరించుట ద్వారా ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,పశువైద్యాధికారి డాక్టర్ శివానంద్, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో జరిగిన 'మెప్మా - నిపుణ' మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.








నంద్యాల పట్టణములోని స్థానిక శ్రీ రామకృష? పీజీ కళాశాల ప్రాంగణంలో శనివారం "మెప్మా - నిపుణ మెగా జాబ్ మేళా" ను ఘనంగా నిర్వహించారు . నిపుణ మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్, రామకృష? విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృషా?రెడ్డి, మెప్మా పీడీ వెంకట దాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు.

ఈ సందర‌రేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ "ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టినప్పుడు వాటిని వదులుకోకూడదని . నిరుద్యోగ యువతకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరియు మెప్మా కలిసి ఒకే వేదికపైకి ఇన్ని బహుళజాతి కంపెనీలను తీసుకురావడం అభినందనీయని . యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలన్నారు". "కేవలం డిగ్రీ పట్టాలు ఉంటే సరిపోదని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను (స్కిల్స్) మెరుగుపరుచుకోవాలన్నార. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్నవారికే కార్పొరేట్ రంగంలో మంచి గుర్తింపు లభిస్తుందని . స్థానిక యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించడమే ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని . ఈరోజు చిన్న ఉద్యోగంలో చేరినప్పటికీ, నిరంతర కృషి, పట్టుదలతో పని చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. యువత తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మెప్మా మరియు నిపుణ సంస్థల ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించిన యువతకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర‌రేగా డాక్టర్ జి. రామకృషా?రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల వేదికగా ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువకుడికి, యువతికి ఒక గౌరవప్రదమైన ఉద్యోగం లభించాలనేది మా ఆశయమని అందుకే విద్యార్థుల ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో మెప్మా మరియు నిపుణ సంస్థలతో కలిసి ఈ 'మెగా జాబ్ మేళా'ను ఏర్పాటు చేశామన్నారు . నంద్యాల జిల్లాలోని యువతలో అదుతేమైన తెలివితేటలు ఉన్నాయని. సరైన వేదిక దొరికితే వారు ప్రపంచ స్థాయిలో రాణించగలరన్నారు . ఇంటర్వ్యూలలో పాల్గొనే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని . ఒక్కసారి అవకాశం రాకపోయినా నిరాశ చెందకుండా, మనలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు . రామకృష? విద్యాసంస్థలు కేవలం నాణ్యమైన విద్యకే కాకుండా, విద్యార్థుల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్‌మెంట్స్ విషయంలో కూడా ఎప్పుడూ ముందుంటాయన్నారు

మెప్మా పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రైవేట్ రంగంలో మంచి అవకాశాలు కల్పించేందుకు మెప్మా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ మేళాలో హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, రిలయన్స్ జియో, పేటీఎం, మెడ్‌ప్లస్, జస్ట్‌డయల్, అమర రాజా, ఎన్ ఐ ఐ టి, సువిధా స్టాఫింగ్ సొల్యూషన్స్ వంటి దాదాపు 15 కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో నిపుణ ప్రతినిధులు, కళాశాల అధ్యాపక బృందం , టిడిపి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఏ పి టి ఎఫ్ రీజియన్ కార్యాలయంలో 2026 క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

పోరుమామిళ్లడిసెంబర్ 20 (పల్లె వెలుగు)



పోరుమామిళ్లలోని ఏ పి టి ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) రీజియన్ కార్యాలయంలో శుక్రవారం 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కార్యకర్తలు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందర‌రేగా పూర్వ ఉపాధ్యాయులు గురుమూర్తి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే విద్యార్థులు భవిష్యత్తులో సమాజంలో మంచి%--%చెడులను గుర్తించి, తమ కుటుంబ అభివృద్ధికి దోహదపడతారని అన్నారు. ఉపాధ్యాయుల బోధన వల్ల విద్యా రంగంతో పాటు సమాజం, కుటుంబం కూడా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఏ పి టి ఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

## బండిఆత్మకూరు లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు
డిసెంబర్ 19 :



బండి ఆత్మకూరు గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ప్రధాన వీధిలో పేర్కొని పోయి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. స్థానిక చౌడేశ్వరి ఆలయం ప్రాంతంలో పెద్దగా గుంతలు ఏర్పడడంతో ఈ ప్రాంతం గుండా మోడల్ స్కూలుకు ఆర్టీసీ బస్సు వెళ్లాలంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి అక్బర్, హరిత రాయబార్లందరూ ఇక్కడికి చేరుకొని గుంతలను పూడ్చి వేయించారు. చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలించారు. తాసిల్దార్ పద్మావతమ్మ ఆధ్వర్యంలో బండి ఆత్మకూరులోనూ, పార్నపల్లి గ్రామంలో ఎంపీడీవో గాయత్రి ఆధ్వర్యంలోనూ, స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి ర్యాలీలను చేపట్టారు. అన్ని గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు అంగన్వాడీ టీచర్లు వర్కర్లు, ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి గైరాజరయ్యారు.

## పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి.





కలెక్టరేట్‌లో స్వరా?ంధ్ర:స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం.

జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వరా?ంధ్ర%--%స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు.శనివారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో స్వరా?ంధ్ర-స్వఛ్ఛాంధ్రకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ...ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వరా?ంధ్ర%--%స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగించి మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.అనంతరం డిఆర్ఓ రాము నాయక్, అధికారులు, సిబ్బందితో కలిసి స్వరా?ంధ్ర-స్వఛ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## రాష్ట్రస్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని

బండి ఆత్మకూరు
పల్లె వెలుగు డిసెంబర్ 19:



బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వై రేవతి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ పేర్ పోటీలకు ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ శనివారం తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అని అన్నారు. ఈ నెల 19వ తేదీన నంద్యాలలోని ఎస్పిజి పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విద్యాశాఖ నిర్వహించడం జరిగిందని అన్నారు. అక్కడికి 300 ప్రాజెక్టులు విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగిందని అన్నారు. అందులో ఏడు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని అన్నారు. బండి ఆత్మకూరులో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రేవతి ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ ఎఫ్ ఐ డి కన్సర్వేషన్ వాటర్ ప్లాంట్ లోను థీమ్ కు సంబంధించి వాటర్ కన్జర్వేషన్ మరియు మేనేజ్మెంట్ ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి వెళ్లడం చాలా సంతోషించదగ్గ విషయమని ఎందుకు కృషి చేసిన విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు హాజీ భాషను ప్రిన్సిపాల్ సయ్యద్ రఫీ అభినందనలు తెలిపారు.

## కేసీ కెనాల్ లో పడి వృద్ధురాలు మృతి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 19 :



బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామానికి చెందిన బండి భాగ్యమ్మ (73) అనే వృద్ధమైన కర్నూల్ కడప కాలువలో పడి మృతి చెందిందని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. శనివారం ఉదయం గ్రామానికి సమీపంలో ఉన్న కేసీ కెనాల్ వద్దకు బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థి సైన్స్ ప్రాజెక్ట్ లో రాష్ట్రస్థాయికి ఎంపిక... ప్రిన్సిపల్ నాగేశ్వరరావు.

రుద్రవరం. పల్లె వెలుగు:

నంద్యాలలో జిల్లా స్థాయిలో 19 న నిర్వహించిన జాతీయ సైన్స్ డే కార్యక్రమంలో రుద్రవరం ఆదర్శ పాఠశాల మరో ఘనవిజయాన్ని నమోదు చేసింది. రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి శశిధర్ గ్రీన్ ఎనర్జీ లో భాగంగా మిని వాటర్ క్రేన్ అంశంపై రూపొందించిన వినూత్న శాస్త్రీయ ప్రాజెక్ట్‌తో స్టేట్ లెవల్‌కు ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా మండలానికే గర్వకారణంగా నిలిచిందని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అన్నారు.పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరుల ప్రాధాన్యతను ప్రతిబింబించే విధంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌లో విద్యార్థి శశిధర్ తన సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక నైపుణ్యాలను చాటిచెప్పాడు. జిల్లా స్థాయి పోటీల్లో న్యాయనిరే?తల ప్రశంసలు అందుకొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం విశేషంగా పేర్కొనదగినది అన్నారు.ఈ విజయానికి పాఠశాల సైన్స్ ఫ్యాకల్టీ



అందించిన నిరంతర మార్గనిర్దేశం కీలకంగా నిలిచింది అన్నారు. ముఖ్యంగా ఇన్చార్జి ఉపాధ్యాయిని రజినీ సైన్స్ ఫ్యాకల్టీ లలిత నజీయ మున్నిస బేగం,సుప్రియ, విర ప్రకాష్ అగ్రికల్చరల్ జ్యోతి ప్రాజెక్ట్ రూపకల్పన, భావన స్పష్టత, శాస్త్రీయ విశ్లేషణలో అందించిన సహకారం అభినందనీయం. ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి ఈ విజయానికి బలమైన ఆధారంగా నిలిచింది అని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్



మాట్లాడుతూ, “నంద్యాలలో జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ డే కార్యక్రమంలో మా విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకం. ఈ విజయం పాఠశాలలోని విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని మరింత పెంపొందిస్తుందని తెలిపారు.

ఈ ఘన విజయానికి కారకులైన విద్యార్థి శశిధర్ కు, సైన్స్ ఫ్యాకల్టీకి, అగ్రికల్చర్ ఉపాధ్యయ బృంద%శీ%,తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కర్నూలు జీజీహెచ్‌లో ఘనంగా ‘స్వరాంధ్ర : స్వఛ్ఛాంధ్ర’ కార్యక్రమం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (%++ఎ%)లో శనివారం ‘స్వరా?ంధ్ర %--% స్వఛ్ఛాంధ్ర’ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి నేతృత్వంలో వైద్యులు, నర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది స్వఛ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు.

మొక్కలు నాటిన సిబ్బంది

ఈ సందర్భంగా డా. లక్ష్మీబాయి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్క నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించవచ్చు” అని ఆమె



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని సదరం బ్లాక్ వద్ద వైద్య సిబ్బందితో కలిసి ఆమె మొక్కలు నాటారు.

బయో మెడికల్ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక సూచనలు

వైద్య సేవల్లో శుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తూ, ఆసుపత్రిలో బయో మెడికల్ వేస్ట్ (జీవ వైద్య వ్యర్థాల) నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వ్యర్థాలను వేరుచేసే విధానం మరియు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆమె ఆదేశించారు. రోగులకు



మెరుగైన వైద్య సేవలతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ఆసుపత్రి లక్ష్యమని తెలిపారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నాగేశ్వరరావు, %జూ=మీా% డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, %ూా=మీా% డా. క్లింటన్, నర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదంతా కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 20

వైయస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా రేపటి నుంచి కోడుమూరు నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమంపోస్టర్ ఆవిష్కరించిన వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో రాజకీయాల్లో అడుగుపెట్టిన కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ ఎస్ఈసీ సభ్యులు, కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ నుంచి ఏడాది పాటు నియోజకవర్గంలో కంటి వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. జగనన్న బాటలో సేవా రాజకీయాలు..కంటి చూపుకు భరోసా.. ప్రతి ఇంటికి వైద్యం అన్న నినాదంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శనివారం గూడురు పట్టణంలో



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ..కోడుమూరు నియోజకవర్గంలో ఏడాదంతా కంటి వైద్య పరీక్షలు చేసేందుకు వైయస్ జగన్ పుట్టిన రోజు డిసెంబర్ 21న శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అధినేత పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే సేవగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఈ ఏడాది ప్రారంభమయ్యే ఈ కంటి వెలుగు కార్యక్రమం, వచ్చే ఏడాది జగనన్న పుట్టినరోజు నాటికి వేలాది మందికి చూపును తిరిగి అందించి. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వాహణకు కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఎంతగానో ప్రోత్సాహం అందించారని, ఈ నెల 18న పార్టీ అధినేత వైయస్ జగన్ చేతుల మీదుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి సమక్షంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారని తెలిపారు.గూడూరు పట్టణం నందు మన అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు, కులమతాలకు అతీతంగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తానని డాక్టర్ ఆదిమూలపు సతీష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ చైర్మన్ జె వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పి ఎన్ అస్లాం, లక్ష్మన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నందకిషోర్, కిషోర్, ఖలీల్, మద్దిలేటి, కోఆప్షన్ మెంబర్ దౌల, కేడీసీసీ మాజీ డైరెక్టర్లు సత్యాలు, రంగడు, రవి ప్రతాప్, అంజి, నాగరాజు, శ్రీను, మధు, వెంకటేష్, ప్రభాకర్, రవి, అంజి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ వైస్ చైర్మన్

గూడూరుపల్లెవెలుగు డిసెంబర్ 20

గూడూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజకులయప్పను గూడూరు పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం తమ పార్టీ నేతలతో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎస్సై రాజా కులయప్పతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు స్పందించిన ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు తన



వంతు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెండవ వై చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్లు ఖలీల్ భాష జింకల కుమార్ డ్రైవర్ మదిలేటి నందకిషోర్ టీచర్ కిషోర్ కో ఆప్షన్ సభ్యులు మదర్ సార్ వైకాపా నాయకులు జింకల నాగరాజు పత్తి రంగడు కొండి గిరి గిడ్డయ్య సత్యాలు చికెన్ వల్లి హబీబ్ రవి ప్రతాప్ పాముల శివ దండు శీను బోజుగు ప్రభాకర్ టక్కు మధు సింగనగిరి గిడ్డయ్య కోడిగుడ్ల రహీం పిఎన్ షఫీ సమీర్ శ్రీకాంత్ ఎం శివ పాముల రంగన్న ఇటికల షేక్షావలి నాసిర్ భాష సింగనిగిరి షీలా రేవుల గోవిందు తదితరులు పాల్గొన్నారు

## గజ్జహళ్లి లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కూటమి నాయకులు





శరవేగంగా సీసీ రోడ్లు నిర్మాణం
గత ప్రభుత్వ హయానికి భిన్నంగా పరిస్థితి
కూటమి ప్రభుత్వం రాజకీయాలకంటే అభివ ృద్ధికే ప్రాధాన్యం

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 20**

గ్రామాల భివ ృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు ఆరుబోట్ల గిరిమల్ల, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీ రసూల్, పూజారి రామలింగ అన్నారు. గజ్జహళ్లి గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను మాజీ జడ్పీటీసీ తిమ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా కూటమి నాయకులు మాట్లాడుతూటీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, ఎంపీ నాగరాజు చొరవతో గ్రామానికి మహర్దశ వచ్చిందన్నారు.పల్లెల్లో అభివ ృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఐదేళ్లపాటు అభివ ృద్ధి జాడలేని గ్రామాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు వర్షం కురిస్తే అడుగు తీసి అడుగు వేయడానికి వీలుకాని విధంగా వున్న రహదారులు ఇప్పుడు సిమెంట్ కాంక్రీట్‌తో ముస్తాబవుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులతో ప్రస్తుతం గజ్జహళ్లి గ్రామంలో అభివ ృద్ధి పనులు ముమ్మంగా జరుగుతున్నాయి. వైసీపీ హయాంలో ఉపాధి నిధులతో పనులు చేపడితే బిల్లులు వస్తాయో, లేదో అన్న అనుమానంతో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేవారు కాదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుతోపాటు, ఉపాధి హామీ నిధులతో చేపట్టే పనులకు వెంటనే బిల్లులు మంజూరవుతుండడంతో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు పోటీ పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయాలకంటే అభివ ృద్ధికే ప్రాధాన్యం ఇస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ గోపాల్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, కూటమి నాయకులు లక్ష్మినారాయణ రెడ్డి, డీలర్లు పంపా, తాయప్ప , కుబేర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా వెదురు రవాణా..

చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది సమీపంలోని అడవి ప్రాంతం నుంచి అక్రమంగా అటవీ సంపదను కొల్లగొట్టి తరలిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు. పార్వతీపురం కాలనీ ఆర్చి పక్కన ఉన్న అటవీ ప్రాంతం నుండి నిత్యం బొలెరో వాహనాల్లో అక్రమంగా వెదురు తరలిస్తున్నారని తెలిపారు.అటవీ శాఖ కార్యాలయం సమీపంలోనే వెదురు అక్రమంగా రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచడంతో పలు విమర్శలకు తావిస్తోంది.అటవీ సంపద అక్రమ వ్యాపారులకు మహానంది రాజా మార్గం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది.అటవీ సంపద దోపిడీకి కాకుండా చూడాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది. ఆ శాఖ అధికారులు ఏనాడూ ఈ బాధ్యతను నిర్వహించిన దాఖలాలు కనిపించవు. కేసులు నమోదు చేస్తున్నారో లేదో కానీ, నిత్యం అటవీ సంపద యథేఛగా తరలిపోతున్నాయి. ఇప్పటికైనా మహానంది అటవి శాఖ అధికారులు అక్రమార్కులకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న అటవీ సంపదను అడ్డుకట్ట వేయాలని ప్రక ృతి ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.

## స్వరా?ంధ్ర స్వఛ ెఆంధ్ర కార్యక్రమం,,,,




**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 20**

నందవరం మండలంలోని గ్రామాల్లో పర్యావరణం లోగ్రామసభలు గ ృహంలో వివిధ రకాల వస్తువులు/పదార్థాలను ఉపయోగించిన తర్వాత వాటిని ఇతర అవసరాలకు వాడుకోవాలని ప్రజలకు తెలియజేశారు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి తెలియజేయడమైనది. నాగులదిన్నె లో గ్రామసభ, శానిటేషన్ పై ర్యాలీ, నిర్వహించారు స్వరా?ంధ్ర స్వఛ ెఆంధ్ర మీద ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి పుల్లయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాలక ృష? నాగులదిన్నె పంచాయతీ కార్యదర్శి నౌ సన్న, మరియు సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు డాక్టర్ ఈరన్న, జబ్బర్, తిమ్మప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే హిందూ సమ్మేళన ఉద్దేశం

### అలరించిన చిన్నారుల కోలాట ప్రదర్శనలు. ఆకట్టుకున్న సాంస్కృతిక న ృత్యాలు..

**మహానంది, పల్లె వెలుగు**










ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే ఈ హిందూ సమ్మేళన ఉద్దేశం అని కాకనూరు శారదా పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతి స్వామి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గాజుల పల్లె సంఘ మండలం ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు చిన్నారుల కోలాట ప్రదర్శనలు, కూచిపూడి, నాట్య ప్రదర్శనలు, భక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.శివ యోగేంద్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ.. పురాణాలు, ఇతిహాసాలు, సాంప్రదాయాల భావంతో సనాతన ధర్మం ప్రారంభం అయిందన్నారు. ఈ సనాతన ధర్మం ప్రతిరూపమే హిందూ సమ్మేళనం అని అన్నారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వ్యక్త కాశిభట్ల శివప్రసాద్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు ఏరువా వెంకటనారాయణ రెడ్డి, విశ్వ హిందు పరిషత్ నాయకులు కాశయ్య, జనార్దన్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు.

క్రీస్తు విలువలను ముందుకు తీసుకుపోవాలి.
ఘనంగా "క్రిస్మస్ హై-టీ " కార్యక్రమం.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.
**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు అని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

శనివారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం తరపున మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్-2025 హైటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...

సుమారు రెండువేల ఏళ్ల క్రితం రోమ్ సామ్రాజ్యంలో జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నారన్నారు.

క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు డిసెంబర్ 24, 25వ తేదీలలో అత్యంత ఘనంగా జరుపుకుంటారన్నారు.

ప్రభుత్వం క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం తరపున సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. క్రీస్తు విలువలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నం రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ.... కరుణ, దయ, దాత ృత్వం కలిగిన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి దారి చూపుతాయన్నారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

క్రిస్మస్ హైటీ కార్యక్రమం సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కేక్ కట్ చేసి క్యాండిల్ వెలిగించి క్రైస్తవ సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడి అరెస్ట్.. 254 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.

**కల్వకుర్తి డిసెంబర్ 20 పల్లె వెలుగు దినపత్రిక:**

కల్వకుర్తి పట్టణంలో దొంగతనం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం .. కల్వకుర్తి పట్టణంలోని విద్యా నగర్ లో నివాసం ఉంటున్న పూజారి చిరివెళ్లి శ్రీనివాస శర్మ, భార్య ప్రసన్న నవంబర్ 30న ఆంధ్ర ప్రదేశ్ లోని చీరాలకు పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. తిరిగి డిసెంబర్ 8న కల్వకుర్తి కి వచ్చారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువాలో ఉన్న 57.9 బంగారం, ఏడు లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం తో సేకరించి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమయుద్దీన్ అలియాస్ షంముద్దీన్ ను శ్రీనివాస శర్మ ఇంట్లో చోరీ చేసినట్లు గుర్తించారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, డీఎస్పీ వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బ ృందాన్ని ఏర్పాటు చేసి కండ్లా పోలీసుల సహకారంతో ఈనెల 17న పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ. 30,2,400 నగదుతో పాటు 254 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకుని,



నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించిన సిఐ తెలిపారు.

## ఎర్రవల్లి దీక్షకు మద్దతు తెలిపిన.. రాంబల్ నాయక్.

**చారకొండ డిసెంబర్ 20 పల్లె వెలుగు దినపత్రిక:**

చారకొండ మండలం ఎర్రవల్లి - గోకారం రెవెన్యూ శివారు లో డిండి- నార్లాపూర్ జలాశయ నిర్మాణాన్ని రద్దు చేయాలని ఆ గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. శనివారం జరిగిన రిలే నిరాహార దీక్షకు తెలంగాణ రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబల్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై దీక్షకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. జలాశయ నిర్మాణాన్ని రద్దు చేయాలనే డిమాండ్ న్యాయ పరమైనదేని, మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, భాషను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా క ృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గవర్నర్ మరియు రాష్ట్రపతి వరకు తీసుకెళ్లి ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంబల్




నాయక్ తో పాటు దేవిలాల్ చౌహాన్, జుమ్లా నాయక్ , సాయికుమార్ మరియు గ్రామస్తులు, గ్రామ యువకుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ సర్పంచ్ కు ఘన సన్మానం



వెల్దండ డిసెంబర్ 20 పల్లె వెలుగు దినపత్రిక:

మండల కేంద్రంలో సర్పంచ్ గా విజయం సాధించిన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ను అంగన్వాడి టీచర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ నివాసానికి అంగన్వాడి టీచర్స్ మరియు ఆశావర్కర్లు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్దండ సర్పంచ్ కు ఘన సన్మానం



వెల్దండ డిసెంబర్ 20 పల్లె వెలుగు దినపత్రిక:

మండల కేంద్రంలో సర్పంచ్ గా విజయం సాధించిన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ను అంగన్వాడి టీచర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ నివాసానికి అంగన్వాడి టీచర్స్ మరియు ఆశావర్కర్లు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## విధ్వంసమౌతున్న భిన్నత్వంలో ఏకత్వం




-పెట్రేగుతున్న విద్వేషమే కారణం : 'పుస్తక సూర్తే'లో వసంత కన్నాభిరాన్

పుస్తకం విజ్ఞానాన్ని అందించే ఆయుధం : ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగరావు

చరిత్రకు సజీవ సాక్ష్యం పుస్తకం : నవతెలంగాణ ఎడిటర్ రాంపల్లి రమేశ్

హైదరాబాద్:

దేశంలో రోజురోజుకు పెట్రేగుతున్న విద్వేషం వల్ల భిన్నత్వంలో ఏకత్వం విధ్వంసమవు తున్నదని ప్రముఖ రచయిత వసంత కన్నాభిరాన్ అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో "పుస్తక సూర్తే.. పుస్తకం ఒక దారి దీపం" అనే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గతంలో హైదరాబాద్ నగరంలో ముస్లింలు, హిందువులు, ఆంగ్లో ఇండియన్లు వంటి అనేక మతాలు, వర్గాల ప్రజలు స్వేఛగా కలిసి మెలిసి జీవించే వారని గుర్తు చేశారు. నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశ సమగ్రతకు ప్రమాదకరమని హెచ్చరించారు.పుస్తక రచయితలు తమ రచనలపై వచ్చే విమర్శలను సవాలుగా తీసుకుని కలానికి మరింత పదును పెట్టాలని సూచించారు. ఈ సందరరేగా 'కఠోర షడ్జమాల' పుస్తకం విషయంలో తన అనుభవాన్ని గుర్తు చేశారు. ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగరావు మాట్లాడుతూ పుస్తకం విజ్ఞానాన్ని అందించే ఆయుధమని అన్నారు. ప్రపంచమంతా తిరిగినా, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా తాను ఏనాడు పుస్తకాన్ని వీడలేదని గుర్తు చేసుకున్నారు. తన సంపాదనలో ఎక్కువ భాగం పుస్తకాల కోసమే ఖర్చు చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని వ్యాపకంగా చేసుకోవాలని సూచించారు. నవతెలంగాణ ఎడిటర్ రాంపల్లి రమేశ్ మాట్లాడుతూ విద్వేష భావజాలం మనుషుల్ని విడదీస్తున్న ప్రస్తుత తరుణంలో వారందర్నీ ఏకం చేసే వారధిగా పుస్తకం తనదైన పాత్రను పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. పుస్తకం చరిత్రకు సాక్ష్యం, వర్తమానానికి కర్తవ్యం, భవిష్యత్‌కు మార్గదర్శకమని చెప్పారు.పాలకులు అభిప్రాయాలు చెప్పడమే దేశ ద్రోహంగా చిత్రీకరించి, ఆలోచనలను అణచి వేస్తున్నారని విమర్శించారు. 75ఏండ్ల స్వతంత్ర భారతంలో కూడా ఓట్లు అమ్ముకునే దుస్థితికి కారణమెవరని ప్రశ్నించారు. ప్రతిరోజూ ట్రిలియన్ డాలర్ల కొద్దీ సంపద సృష్టిస్తున్నా, ప్రపంచంలో ప్రజలు ఆర్థాకలితో ఎందుకు అలమటిస్తున్నారని అడిగారు. డిజిటల్ సీన్లు, వేగవంతమైన ఫ్లాష్ ఫ్లాష్‌లు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయనీ, నేనేంటి? ఎందుకు జరుగుతోంది? కారణమెవరు? వంటి ఆలోచనలు మస్తిష్కాల్లోకి రాకుండా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. మనుషుల్ని మధ్య యుగాల వైపు తీసుకుపోతున్నారనీ, ప్రశ్నించే ప్రజల్ని విద్వేషాల చట్రంలో బంధిస్తున్నారని చెప్పారు. వీటన్నింటిని పుస్తకం ద్వారానే ఛేధించగలమని స్పష్టంచేశారు. దశాబ్దాల సుదీరె చరిత్ర కలిగిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పుస్తక ప్రదర్శనకే పరిమితం కాకుండా%ో% తనదైన శైలిలో సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్నదని తెలిపారు. అనంతరం బుకఫెయిర్ అధ్యక్షులు యాకుబ్, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి వక్తలను సన్మానించారు.

# 'ఉపాధి హామీ' కోసం దేశవ్యాప్త ఉద్యమం




అమరావతి : కొత్తగా తీసుకొచ్చిన వీబీ- జీ రాం జీ బిల్లుతో పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను కొనసాగించాలని తెలిపారు. దీనికోసం దేశవ్యాప్త ఆందోళన చేపడతామని ఆయన కేంద్రాన్ని హెచ్చరించారు. శనివారం ఏపీలోని విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కూడా ఈ సమావేశంలో ఉన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీ రాం జీ పథకాన్ని తీసుకొచ్చారనీ, దీనిలో కార్మికులకుగానీ, రాష్ట్రాలకుగానీ ఎటువంటి హక్కులూ లేవని అన్నారు. ఉన్న హక్కులు కూడా పాక్షికంగానే ఉన్నాయని తెలిపారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని, ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని అన్నారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని, అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని తెలిపారు. కూలీరేట్లు పెరిగాయని చెబుతున్నారని, ఆచరణలో కూలీరేట్లు, వేతనాలు తగ్గాయని పేర్కొన్నారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం పయోగపడుతుందని విమర్శించారు. పథకంలో నిధులు గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని, ప్రస్తుతం 60:40గా మార్చారని తెలిపారు. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడంతో ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. పైగా దీనికి నిధుల కేటాయింపు డిమాండును బట్టి కాకుండా రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని, ఇప్పుడు పనిచేసిన తర్వాత ఇచ్చేలా పథకాన్ని రూపొందించారని తెలిపారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదనీ, ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని చెప్పారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని అన్నారు. రెండు పార్టీలూ మోడీని చూసి భయపడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీతో దళితులు, బలహీనవర్గాలకు తీవ్రనష్టం ఉపాధిహామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ బిల్లు తీసుకురావడం సరికాదని, దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, ఈ బిల్లుతో వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు.

# 'హి' జాబ్

'ఆరునెలలు సావాసం చేస్తే వారు వీరవుతారు, వీరు వారవుతారు' అనేది ఒక సామెత. ఇది అక్షరాలా వాస్తవమేనని నిరూపించారు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్. ఇంతకాలంగా బీజేపీ, సంఘ పరివార్‌తో చేతులు కలిపి, స్నేహం చేసి పదవులను భవిస్తున్నందుకు జేడీయూ నేత, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న నితీష్‌కూ వారి భావజాలము తలకెక్కి ఉంటుందనే అనిపిస్తున్నది.స్త్రీల పట్ల, ముస్లింల పట్ల వ్యవహరించే తీరు చూస్తే బీజేపీ అడుగుల్లో అడుగేస్తున్నాడని అనిపిస్తున్నది. మొన్నీ మధ్య బీహార్ రాజధాని పాట్నాలో ఆయుష్ డాక్టర్లుగా ఎంపికయిన వేయిమందికి, నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని ఒకటి నిర్వహించారు. ఆ పత్రాలను ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ ఒక్కొక్కరికి అందించే క్రమంలో, ఎంపికయిన ఓ ముస్లిం డాక్టరు నుస్రత్ పర్వీన్ నియామక పత్రాన్ని తీసుకునేందుకు వచ్చింది. ఆమె ముఖానికి హిజాబ్ ధరించింది. పత్రాన్ని ఇస్తూ సీఎం ఆమె హిజాబ్‌ను తీయమని అడగటమే కాక, వెంటనే స్వయంగా అందరిముందు అమ్మాయి హిజాబ్‌ను పట్టుకుని గుంజాడు. ఆమె బిత్తరపోయింది. వేదికపై ఉన్నవాళ్లు గొల్లున నవ్వారు. ముఖ్యమంత్రి తన చేతులతో హిజాబ్‌ను తొలగించాలని లాగడం, ఇపుడు దేశమంతా పెద్ద చర్చనీయాంశమైంది.

దేశంలోనే కాదు, ప్రపంచంలోనే కూడా చర్చ, నిరసన వ్యక్తమవుతున్నది. ముస్లింలు హిజాబ్‌ను ధరిస్తరనేది అందరికీ తెలిసిన విషయమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత విశ్వాసాన్ని ప్రకటించుకునే హక్కు ఉంది. దాన్ని నిరోధించడం అంటే రాజ్యాంగ హక్కును నిరాకరించడం అవుతుంది. ఇక రెండో విషయం, ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చర్యకు పూనుకోవడం, అదీ ముఖ్యమంత్రిగా ఉండి చేయడం నేరం అవుతుంది. అంతమంది ప్రజలముందు ఒక స్త్రీని ఇబ్బంది పెట్టడం వేధింపుల కిందికి రాదా! ఆమె ఏ బట్టలు వేసుకోవాలి, ఏది వేసుకోకూడదో నిర్దేశించడం సాంస్కృతిక పోలీసింగ్ అవుతుంది. ఆమె ఆత్మగౌరవానికి వ్యక్తిగత స్వేఛకు భంగం కలిగించడం క్షమించరాని నేరం.ఎవరో ఒక వ్యక్తి మహిళను మనోవేదనకు గురిచేశాడంటే, అది వేరు.




సాక్షత్తూ ముఖ్యమంత్రి బహిరంగంగా మహిళను అవమానపరచడాన్ని అందరూ ఖండిస్తున్నారు. ఈ ఘటన వైరల్ అయి వివాదం కాగానే కేంద్రమంత్రిగా ఉన్న బీజేపీ నాయకుడు గిరిరాజ్ సింగ్ నితీష్ చర్యను సమర్థిస్తూ మాట్లాడటం మరింత అజ్యం పోస్తోంది. "ఇదేమీ ఇస్లామిక్ దేశం కాదు. నియామక పత్రం ఇస్తున్నపుడు ముఖం చూస్తే తప్పేమిటి? తండ్రిలా ఆ పనిచేశాడు" అని సమర్థించాడు. ఇక యూపీ మంత్రి సంజయ్ నిషాద్ అయితే నవ్వుతూ దుర్మార్గమైన వ్యాఖ్యానాలు చేశాడు. అదే రాజస్థాన్, హర్యాణా స్త్రీలు వారు ధరించిన గూంగట్, ముసుగులను ముస్లిం వ్యక్తులు తొలగించి చూస్తే ఒప్పు కుంటారా? అని ఓమర్ అబ్దుల్లా వేసిన ప్రశ్న సరైనదిగానే అనిపిస్తుంది. ఈ సంఘటన జరుగుతున్న సందర్భలోనే ఘనత వహించిన ప్రధానిగారు ఓమన్‌లో పర్యటిస్తున్నారు. అక్కడి ముస్లిం సంప్రదాయాల ప్రకారం చేసే మర్యాదల్ని స్వీకరిస్తూనే ఉన్నారు. ఇదీ వీరి ద్వంద్వ ప్రవర్తనలకు నిదర్శనం. కొందరేమో నితీష్‌కుమార్ మానసికస్థితి సరిగా లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఒక రాష్ట్రానికి పాలకుడిగా ఉన్నవాడి మానసికస్థితి బాగా లేకపోతే పాలనకే అనర్హుడు కదా! ఇది నితీష్ మానసిక స్థితే కాదు, నేటి కేంద్ర పాలకుల మానసికత అలాగే ఉంది. ప్రముఖ సినిమా నటి జైరా వాసిమ్ నితీష్ చర్యను తీవ్రంగా ఖండించారు. క్షమాపణ చెప్పాలని కోరారు. సినీనటి రాఖీసావంత్ అయితే 'నేను మీ ధోవతిని అందరి ముందు లాగితే మీకు ఎలా అనిపిస్తుంది' అంటూ నిలదీశారు. "మహిళలు సంప్రదాయంగా పాటించే పరదాని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తాను. కానీ ఒక ముస్లిం వైద్యురాలి పట్ల నితీష్ వ్యవహరించిన తీరును ఎంతమాత్రం సమర్థించను. ఈ దుశ్చర్యను కఠిన పదజాలంతో ఖండిస్తున్నాను" అని ప్రముఖ రచయిత జావెద్ ఆక్తర్ అన్నారు. ఇది కేవలం నుస్రత్ పర్వీన్, నితీష్‌కుమార్ సంఘటనకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు.

ఇది రెండు రకాల పీడనల మనస్తత్వానికి సంబంధించినది, ఒకటి ప్రధానమైనది, స్త్రీలను చులకనగా, వివక్షతతో చూసే మనస్తత్వం. రెండోది మతతత్వ ద ృక్పథంతో చూసేది. వీటి రెండింటినీ సమర్థించే ఆలోచనా ధార కలిగిన పాలకులే నేడు పరిపాలన చేస్తున్నారు. పురుష అహంకారం, మత దురహంకారం రెండూ మనదేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. బీజేపీతో అంటకాగుతున్న మిగతా ప్రాంతీయ పార్టీలు, నాయకులు కూడా ఇలాంటి చర్యలు ఖండించడానికి ముందుకు రాకపోవడం, రాజీపడటం నేటి విషాదం. అయితే ప్రతిపక్షాలంతా ముక్తకంఠంతో నితీష్ చర్యను ఖండించారు. హక్కుల సంఘాలూ వ్యతిరేకించాయి. ప్రజాస్వామ్యము, రాజ్యాంగం హక్కులను కాలరాస్తున్న నేటి పాలకుల చర్యలను ప్రజలు అర్థం చేసుకుని తిప్పికొట్టాలి. లేకుంటే నాటి దుశ్శాసన పర్వం పునరావ ృతమవుతుంది. అందుకే "చీర లాగినా, హిజాబ్ గుంజినా, అది వస్త్రాపహరణమే/నాడు దుశ్శాసనుడైతే/నేడు శాసనుడు" అని కవి షుకూర్ కవిత్వీకరించారు.

# పరుగు ఆపని పసిడి..
# నేటి రేట్స్ ఎలా ఉన్నాయంటే..




దేశంలో బంగారం, వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ ధరల్లో దాదాపు 60 శాతం పెరుగుదల కనిపించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్‌లో ధరలు అప్పుడప్పుడూ కాస్త తగ్గినట్టు అనిపించినా స్థూలంగా పెరుగుదలే కనిపించింది. ఇక త్వరలో క్రిస్మస్ హాలిడే సీజన్ మొదలు కానుండటంతో ధరల్లో హెచ్చుతగ్గులు స్వల్పంగా ఉండే అవకాశం ఉందనేది మార్కెట్ వర్గాల అంచనా. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,180గా ఉంది. 22 క్యారెట్ ఆర్నమెంటల్ ధర రూ.1,23,000కు చేరుకుంది. వెండి ధరల్లో పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం కిలో వెండి రూ.2,14,000 వద్ద తచ్చాడుతోంది అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 4,338 డాలర్లుగా ఉంది. ఔన్స్ వెండి ధర 67 డాలర్లకు చేరుకుంది. వచ్చే ఏడాది ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఫెడ్ రేట్ కోతపై అంచనాలు పెరగడం, వెండి సరఫరా కొరత, భౌగోళిక అనిశ్చితులు వంటివి ధరలను పరుగులు పెట్టించనున్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ధరలు

చెన్నై: ?1,35,280బీ ?1,24,000బీ ?1,03,450
ముంబై: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
న్యూఢిల్లీ: ?1,34,330బీ ?1,23,150బీ ?1,00,790
కోల్‌కతా: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
బెంగళూరు: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
హైదరాబాద్: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
విజయవాడ: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
కేరళ: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
పుణె: ?1,34,180బీ ?1,23,000బీ ?1,00,640
వడోదరా: ?1,34,230బీ ?1,23,050బీ ?1,00,690
అహ్మదాబాద్: ?1,34,230బీ ?1,23,050బీ ?1,00,690

కిలో వెండి ధరలు

చెన్నై: ?2,26,000
ముంబై: ?2,14,000
న్యూఢిల్లీ: ?2,14,000
కోల్‌కతా: ?2,14,000
బెంగళూరు: ?2,14,000
హైదరాబాద్: ?2,26,000
విజయవాడ: ?2,26,000
కేరళ: ?2,26,000
పుణె: ?2,14,000
వడోదరా: ?2,14,000
అహ్మదాబాద్: ?2,14,000

# రాముడి కన్నీళ్లు..

పొద్దున్నే ఆలయాన్ని తెరిచాడు పూజారి. ప్రతిరోజూ గర్భగుడిని ఆయనే శుభ్రం చేసి రామ్‌లల్లాకు అభ్యంగన స్నానం చేయించి ఆ తర్వాతే భక్తుల దర్శనానికి వీలు కల్పించటం అక్కడి ఆచారం. గర్భగుడిని శుభ్రం చేసిన తర్వాత రామ్‌లల్లా విగ్రహానికి స్నానం చేయించటానికి అన్నీ సిద్ధం చేసుకుంటు న్నాడు పూజారి. భక్తులు కూడా మెల్లిగా వస్తున్నారు. రామ్‌లల్లాకు స్నానం చేయించటానికి దగ్గరికి వెళ్లిన పూజారి ఆశ్చర్యపోయాడు. అప్పటికే రామ్‌లల్లా మొఖం తడిసిపోయి ఉంది. తనకన్నా ముందు గుడి తలుపులు ఎవరూ తెరిచే అవకాశమే లేదు. రామ్‌లల్లా మొఖం ఎవరు కడిగి ఉంటారు? అంతా తన భ్రమ అనుకున్నాడు. రామ్‌లల్లాకు స్నానం చేయించి, వస్త్రంతో తుడిచి రామ్‌లల్లా నుదిట తిలకం దిద్దబోయాడు! రామ్‌లల్లా కళ్ల నుండి నీళ్ల ధారగా కారుతున్నాయి! పూజారి గుండె పిండేసినట్లయింది! రామ్‌లల్లా ఎందుకు కన్నీరు కారుస్తున్నాడో తెలియదు!

"తండ్రి నీ కంట కన్నీరా? ఎందుకు స్వామి? లోకాల కన్నీళ్లు తుడవాల్సిన నీవే కన్నీరు పెడితే మాకు దిక్కెవరు?" అంటూ పూజారి చేతులు జోడించి విలవిల్లాడిపోయాడు!

"కన్నీరు కార్చక ఇంకేమి చేయాలి నాయనా?" అడిగాడు రామ్‌లల్లా.

"స్వామి నావల్ల ఏమి అపరాధము జరిగిందో సెలవియ్యండి! తప్పు దిద్దుకుంటాను!" అంటూ పూజారి చెంపలు వేసుకున్నాడు.

"చీ వల్ల ఎలాంటి అపరాధము జరగలేదు!" అన్నాడు రామ్‌లల్లా కన్నీరు కారుస్తూనే.

"స్వామీ, మీరు కన్నీరు కార్చకండి! చూడలేకపోతున్నాను! ఇక్కడికి వచ్చే భక్తుల వల్ల ఏదైనా అపరాధం జరిగిందా? చెప్పండి. సరిదిద్దుతాను!" అన్నాడు పూజారి రామ్‌లల్లా కన్నీళ్లు తుడుస్తూ బాధతో.

"నా కోసం వచ్చే భక్తులు అపరాధం ఎందుకు చేస్తారు నాయనా?" రామ్‌లల్లా కన్నీళ్లు ఆగటం లేదు.

పూజారి చేతిలోని వస్త్రం పూర్తిగా తడిచిపోయింది. భుజం మీదు వున్న కండువాతో రామ్‌లల్లా కన్నీళ్లు తుడుస్తున్నారు. కాని పూజారికి కుడా దుఃఖం తన్నుకొస్తోంది!ఎన్నడూ ఇలా జరగలేదు. రామ్‌లల్లా ఎందుకు ఇంతగా బాధపడుతున్నాడో?

"మరి ఎందుకు కన్నీరు పెడుతున్నారు స్వామి!" అడిగాడు పూజారి.

'నా కన్నీళ్లకి ఎన్ని కారణాలు ఉన్నాయి! నా పేరు




మీద ఎన్నో దారుణాలు చేస్తున్నారు! పేదలకి ఉపయోగపడే మహాత్మాగాంధీ రోజ్‌గార్ యోజన పేరు మార్చినారు!" అన్నాడు రామ్‌లల్లా.

"పేరు మారిస్తే బాధేందుకు స్వామి? జీరాంజీ అని మీ పేరే పెట్టినారు కదా!" అన్నాడు పూజారి ఆశ్చర్యంగా.

"పిచ్చివాడా! ఆ చట్టం పేరు మార్చటంతో పాటు, అది పేద ప్రజలకు ఉపాధి కల్పించకుండా చేశారు! 100 రోజుల నుండి 125 రోజులకి ఉపాధి పెంచినట్లు చూపించి, పెంచిన ఉపాధికి గ్యారెంటీ లేకుండా చేసి, పేదల పొట్టలు కొట్టనున్నారు! ఇలాంటి స్కీముకి నాపేరు పెట్టి, పేదలకు ఉపయోగపడని నా పేరును బద్నాం చేస్తున్నారు నాయనా!" అన్నాడు రామ్‌లల్లా.

"పేదలకు నష్టం చేసే స్కీముకి మీ పేరు పెట్టడం నిజంగా అన్యాయమే స్వామీ!" అన్నాడు పూజారి చెంపలు వేసుకుంటూ.

"మన దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. ఎదురుగా ఉన్న మనుషులు కూడా కన్పించనంత కాలుష్యం! అయినా సరే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు! మసిబూసి మారేడుకాయ చేశారన్న సామెత లాగా, కాలుష్యం ఉన్న చోట నీళ్లు చిలకరించి మీటర్లను మభ్య పెడుతున్నారు! కాలుష్యానికి కారణం రైతులే అంటూ, దేశ విదేశాలు తిరుగుతూ, ఆయా దేశాల్లో బిరుదులు సన్మానాలు పొందుతూ, ఎంజాయ్ చేస్తున్నారు. మరి కాలుష్యం కోరల్లో చిక్కుకున్న ప్రజలను ఎవరు కాపాడతారా?" ప్రశ్నించాడు రామ్‌లల్లా. పూజారికి ఏం చెప్పాలో తోచలేదు. రామ్‌లల్లా ప్రజల గురించే మాట్లాడుతున్నాడు! కాని ఏలినవారికి ప్రజల గురించిన పట్టింపులేదు!

"నా కన్నీటికి మరో కారణం ఉన్నది! మీ పాలకులు ఒక ప్రార్థనా మందిరాన్ని కూల్చివేశారు !" అన్నాడు రామ్‌లల్లా.

"ముప్పయి మూడేండ్ల కింద కూల్చిన ప్రార్థనా మందిరాన్ని గురించి ఇపుడు ఎందుకు చెబుతున్నారు స్వామీ! అయినా అది ముందు మీ మందిరమే కదా! దానిపై ఇతర మతస్తులు వారి ప్రార్థనా మందిరాన్ని నిర్మిస్తే మేము ఎంతకాలం భరించాలి! అందుకే దాన్ని కూల్చి మీకు భవ్య రామ మందిరాన్ని నిర్మించి మా నాయకుడు సనాతన ధర్మ పరిరక్షణ చేశాడు. అది ముమ్మాటికి చేయదగిన కార్యమే!" అన్నాడు పూజారి ఆవేశంగా.

"ఆవేశపడకు నాయనా! మీ నాయకుడి మీదున్న నమ్మకంతో ధర్మ పరిరక్షణ గురించి, నాకే ధర్మపన్నాలు చెబుతున్నావు! నీవు చెప్పినది ఏనాడో ముగిసింది! నేను చెప్పేది నిన్న ఢిల్లీలో కూల్చేసిన 1,400 ఏండ్ల నాటి శివాలయం గురించి! ధర్మం గురించి 24 గంటలూ నీతి బోధ చేసే సంస్థ ఆఫీసు వద్ద పార్కింగ్ కోసం శివాలయాన్ని, నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు! వీళ్లే కదా వారణాసి గురించి గొప్పలు చెబుతారు! వారణాసిలోని శివుడూ, ఢిల్లీలో కూల్చేసిన శివుడూ ఒక్కటి కాదా? మీ నాయకుడు కొలిచే శివుడేమో గొప్పవాడు, పేదలు మొక్కే శివుడు పనికిరాని వాడా? పూజలందుకుంటున్న ఆలయాన్ని కూల్చేయమని సనాతన ధర్మం చెప్పిందా? పార్కింగ్ కోసం ఒక పురాతన ఆలయాన్ని కూల్చేస్తారా? ఇది శివద్రోహం కాదా? అపుడెపుడో వందల ఏళ్ల కింద ఇతర మతాల వారు మన దేశానికి వచ్చి ఇక్కడి గుళ్లూ, గోపురాలు, కూల్చేశారని, అందుకే వారిని తరిమికొట్టాలని ఉపన్యాసాలు ఇచ్చేది వీళ్లే కదా! మరి శివాలయాన్ని కూల్చి వేసినందుకు వీరినేం చేయాలి? రోడ్లు వేసేటపుడు చిన్న గుడినో, మసీదునో కూల్చేయాల్చి వస్తే, ఆ పక్కన మరింత పెద్ద మందిరాలు కట్టించే కాంట్రాక్టర్లకున్న జ్ఞానం కూడా ఈ సనాతన ధర్మ పరిరక్షణ సంస్థకు లేకపోయింది!" అంటూనే రామ్‌లల్లా విగ్రహం గర్భగుడి చాటింది!

"స్వామీ మీరు ఎక్కడికి వెళుతున్నారు! మీరు వెళితే మాకు దిక్కెవరు?" అన్నాడు పూజారి.

"నాయనా నేను పూజించే శివుడికే మీ నాయకుడి పాలనలో దిక్కు లేకుండా పోయింది. రేపో ఎల్లుండో నాకూ అదేగతి పట్టినా ఆశ్చర్యం లేదు! ఇప్పటికే మీ నాయకుడు అవతార పురుషుడని అక్కడక్కడా చెప్పుకుంటున్నారు. నన్ను ఎవరూ గెంటేయకముందే నేను వెళ్లిపోవటం మంచిది! ఎక్కడికి వెళతానంటావా? నన్ను గుండెల్లో పెట్టుకునే ఆంజనేయుడి లాంటి భక్తులూ, నాకు తీయటి పళ్లు పెట్టడానికి ఎంగిలి చేసే శబరి లాంటి భక్తురాళ్లు ఉన్నారు. వాళ్ల దగ్గరికే వెళతాను! మీ భవ్య మందిరాల కన్నా అవే నాకు ప్రీతిపాత్రమైనవి!" అంటూ రామ్‌లల్లా గండి బయటకు వెళ్లిపోయాడు.

# పార్టీ మారిన హై కమాండ్

పార్టీ మారిన హై కమాండ్
హై కమాండ్! రాజకీయ వ్యవహారాలలో తరచూ వినిపించే వాక్సరణి అది. హై కమాండ్ అనే ఆలోచన బహుళ పార్టీ ప్రజాస్వామ్యానికి భావనాత్మకంగా అసంగతమైనది. పార్లమెంటరీ వ్యవస్థకు ప్రాతిపదికలు అయిన ప్రజా ప్రాతినిధ్యం, జవాబుదారీతనం, పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం మొదలైన సూత్రాలకు హై కమాండ్ ప్రాథమికంగా విరుద్ధమైనది. ఎన్నికైన నిరంకుశ పాలకుడి ప్రభావ ప్రాబల్యాలకు అదొక నిండు తార్కాణం. సంప్రదాయకంగా ఈ పదం కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ%--% గాంధీ కుటుంబంతో ముడివడి ఉంది. ముఖ్యంగా ఇందిరాగాంధీ ప్రప్రథమంగా రాజకీయ వర్గాలలోను, సామాన్య ప్రజానీకంలోను కాంగ్రెస్ హై కమాండ్‌గా పేరుపొందారు. పార్టీ వ్యవహారాలలో తిరుగులేని రీతిలో నిర?యాత్మక అధికారాలను చెలాయించడం ఇందిరతోనే ప్రారంభమవడం వల్లే కాంగ్రెస్ హై కమాండ్‌కు ఆమె పర్యాయపదంగా వెలుగొందారు. ఈ రాజకీయ చరిత్ర ఇప్పుడొక ఆశ్చర్యకరమైన మలుపు తిరిగింది. సమకాలీన హై కమాండ్ కాంగ్రెస్ నుంచి బీజేపీకిబీ 10, జన్‌పథ్ నుంచి 7 లోక్ కల్యాణ్ మార్గ్, 6 ఎ కృష? మీనన్ మార్గ్‌కు మారింది. ఇవి, పదకొండేళ్ల క్రితం వరకు గుజరాత్‌లోను, ఇప్పుడు యావదారేతంలోను రాజకీయ జోడీ నంబర్ వన్‌గా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధికార నివాసాలని మరి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఈ తాజా పరిణామాన్ని పరిగణనలోకి తీసుకోండి. మొన్నగాక అటు మొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా 45 ఏళ్ల నితిన్ నబిన్ ఎంపికయ్యారు. అంతకు ముందు ఆయనెవరో మీకు తెలుసా? బిహార్‌లో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగాను, ప్రస్తుతం ఆ రాష్ట్ర మంత్రిగాను ఉన్న ఈ యువనేత గురించి శ్రద్ధ చూపినవారు ఆ రాష్ట్రం వెలుపల ఎవరూ లేరు. అయితే ఇప్పుడాయన మన జాతీయ పాలకపక్షంలో ఉదయిస్తున్న తారగా, ప్రభవిస్తున్న నాయకుడుగా దేశ ప్రజల దృష్టిలో ఉన్నారు. జగత్ ప్రకాష్ నడ్డా అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఎవరు ఎన్నిక లేదా ఎంపిక అవుతారు (కౌన్ బనేగా బీజేపీ అధ్యక్ష) అనే విషయమై అంతూ పొంతూ లేకుండా ఊహాగానాలు జరుగుతున్నాయి. రాజకీయ వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఇంతలో, అకస్మాత్తుగా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు (వర్కింగ్ ప్రెసిడెంట్)గా నితిన్ నబిన్ పేరు ప్రకటించారు(నాన్%--% వర్కింగ్ ప్రెసిడెంట్






తరహా పదవి ఏదైనా ఉన్నదా ఏమిటి?). కాబోయే కొత్త అధ్యక్షుడు ఎవరో తెలియగానే ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి వెల్లువెత్తారు. ఇలావచ్చిన వారిలో కొంతమంది నితిన్ నబిన్ ఎవరో తాము గుర్తు పట్టలేకపోయామని చెప్పారు.

బీజేపీ అధ్యక్షుడుగా నితిన్ నబిన్ 'ఎన్నిక' పార్టీలో ఎటువంటి అసమ్మతికీ దారి తీయలేదు. ఎవరూ తమ సొంత అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేయలేదు, భిన్నాభిప్రాయానికి తావు లేదు. నితిన్ నబినే అధ్యక్షుడు. ఒప్పుకుని తీరవల్సిందే. 'మాది కచ్చితంగా క్రమశిక్షణతో వ్యవహరించే పార్టీ' అని ఒక నాయకుడు సగర్వంగా చెప్పాడు.

క్రమశిక్షణను పాటించే పార్టీ కావచ్చు కానీ, ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించే పార్టీయేనా? సంపూర?ంగా మాత్రం కానేకాదు, సందేహం లేదు. బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా నితిన్ నబిన్ 'ఎంపిక' ఆ పార్టీలో విస్తృత సంప్రతింపులు, కఠినమైన చర్చల ద్వారా జరగలేదు. ఎదురులేని పార్టీ 'హై కమాండ్' అయిన నరేంద్ర మోదీ%--% అమిత్ షా ద్వయమే ఆయన్ని ఎంపిక చేసింది. అది వారిరువురి సొంత నిర?యం. అందులో మరెవ్వరి ప్రమేయం లేదు. జోడీ నెంబర్ వన్ నిర?యాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎటువంటి ఆక్షేపణ లేకుండా అంగీకరించింది. సంఘ్ పరివార్‌తో పూర్తిగా ముడివడి ఉన్న కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నేత కదా నితిన్ నబిన్.

బీజేపీ హై కమాండ్ ఏకపక్ష నిర?యం కాంగ్రెస్ పార్టీ నాయకత్వ ఊగిసలాట వైఖరికి ఎంత విరుద్ధంగా ఉన్నదో చూడండి. కరా?టకలో సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా కొనసాగించడమా లేక ఆయన స్థానంలో డి.కె. శివకుమార్‌ను నియమించడమా అనే విషయమై కాంగ్రెస్ నాయకత్వం ఒక పట్టాన నిర?యం తీసుకోలేకపోతోంది. 2022లో రాజస్థాన్‌లో సైతం ఏమి జరిగిందో గుర్తు చేసుకోండి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లాత్‌ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టాలని కోరారు. అయితే ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగేందుకు ఆయన ససేమిరా అన్నారు. పార్టీ నాయకత్వం ఆయన నిర?యాన్ని మార్చలేకపోయింది. విధిలేక, ఆయన్ను ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు అంగీకరించింది. రాజకీయ వర్గాలలోను, రాజకీయేతర వర్గాలలోను పేరు ప్రఖ్యాతులు ఉన్న పార్టీ ఎంపీ శశి థరూర్ అనేక కీలక అంశాలపై పార్టీ అధిష్టా'నంతో విభేదిస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ 'హై కమాండ్' ఆయనతో బహిరంగంగా ఘర్షణపడేందుకు సిద్ధంగా లేదు. పార్టీ క్రమశిక్షణను పాటించడమా అది? కాదు. ప్రజాస్వామ్య వైఖరితో వ్యవహరించడమా? ఒక విధంగా అదే అని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఒక విషయాన్ని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు: నేడు బీజేపీలో ఎటువంటి అసంతృప్తినైనా వ్యక్తం చేయడానికంటే, కాంగ్రెస్‌లో గాంధీల సర్వాధిపత్యాన్ని ప్రశ్నించేందుకే ఎక్కువ ఆస్కారమున్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే బీజేపీ శ్రేణులు తమ 'హైకమాండ్'కు భయపడుతుండగా, కాంగ్రెస్ వర్గాలు గతంలో వలే తమ 'హై కమాండ్' మాటను శిరసావహించడం లేదు.

# వైస్ కెప్టెన్ గిల్ ఎంపికపై ఉత్కంఠ

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. 2026 టీ20 ప్రపంచ కప్?కు సమయం దగ్గరపడుతున్న వేళ, డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్ఇండియా తన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టు కూర్పు ఎలా ఉండబోతోంది? ఎవరెవరికి ఛాన్స్ దక్కుతుంది? అనే ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. ముంబయిలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్?లో శనివారం జరగబోయే అత్యంత కీలకమైన సమావేశంపై ఇప్పుడు అందరి ద ృష్టి పడింది. కేవలం ద్వైపాక్షిక సిరీస్ కోసమే కాకుండా, ప్రపంచ కప్?ను ద ృష్టిలో ఉంచుకుని ఈ ఎంపిక జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగనున్న ఈ భేటీలో న్యూజిలాండ్?తో జరగబోయే హెూమ్ సిరీస్?కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్?కు సంబంధించిన జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్?లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోనున్నాడు.సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగనున్న ఈ భేటీలో న్యూజిలాండ్?తో



జరగబోయే హెూమ్ సిరీస్?కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్?కు సంబంధించిన జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్?లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోనున్నాడు. జట్టులో చాలావరకు స్థానాలు ఖరారైనప్పటికీ, కొన్ని స్లాట్స్ విషయంలో మాత్రం ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ముఖ్యంగా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ఆసియా కప్ సమయంలో వైస్ కెప్టెన్?గా ఎంపికైన గిల్, పొట్టి ఫార్మాట్?లో మాత్రం తడబడుతున్నాడు. అతని కోసం సంజు శాంసన్?ను బ్యాటింగ్ ఆర్డర్?లో మార్చడం లేదా పక్కన పెట్టడం వంటివి జరిగాయి. దీనికి తోడు లఖ్?నవూ టీ20కి ముందు గిల్ మెడ గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అతను ఫిట్ నెస్ సాధిస్తాడా? లేద సెలెక్టర్లు కఠిన నిర?యం తీసుకుంటారా? అనేది చూడాలి. న్యూజిలాండ్ సిరీస్?ను టీమ్ఇండియా వరల్డ్ కప్ సన్నాహకాల్లో చివరి అంకంలో భాగంగా చూస్తోంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆటగాళ్ల ఫామ్?ను బట్టి పటిష్టమైన జట్టును తయారు చేయాలని మేనేజ్?మెంట్ భావిస్తోంది. ఈ ఎంపికలో సీనియర్లకు విశ్రాంతి ఇస్తారా? లేక యువకులకు పెద్దపీట వేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా రేపు సాయంత్రానికల్లా వరల్డ్ కప్ భారత జట్టుపై ఒక క్లారిటీ వచ్చేస్తుంది.

# అడిలైడ్ గడ్డపై ట్రావిస్ హెడ్ విశ్వరూపం



డిలైడ్ ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర స ృష్టించాడు.ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది. ఆ లైఫ్ ఇచ్చిన తర్వాత హెడ్ మరింత ఆత్మవిశ్వాసంతో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అడిలైడ్ మైదానంలో ఇది అతనికి వరుసగా నాలుగో టెస్ట్ సెంచరీ. గతంలో ఇలా ఒకే మైదానంలో వరుసగా నాలుగు సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మాన్, మైకేల్ క్లార్క్, స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాల పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు 2022 నుంచి 2025 మధ్య కాలంలో అడిలైడ్‌లో ఆడిన ప్రతి టెస్టులోనూ సెంచరీ బాది హెడ్ వారి క్లబ్‌లో చేరిపోయాడు. అడిలైడ్ అంటే హెడ్ అడ్డా అని ఈ రికార్డుతో మరోసారి నిరూపితమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ట్రావిస్ హెడ్ 196 బంతుల్లో 142 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా భారీ ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం హెడ్ తన వ్యక్తిగత స్కోరును డబుల్ సెంచరీగా మారుస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫామ్ గనుక ఇలాగే కొనసాగితే యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.







## ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

### తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్

అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా(2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది. అనంతరం పాకిస్థాన్ 16.3 ఓవర్లలోనే 2 వికెట్లకు 122 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి.

# కీలక పోరు కోసం టీమిండియాలో మార్పులు

### తుది జట్టులోకి సంజూ శాంసన్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర?యాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేత ృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర స ృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో



ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టుకు కూడా ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే వారు ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. 2023 జనవరి నుంచి ఆడిన 13 ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా కేవలం ఒక్కటి మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు చూస్తుంటే ఆ జట్టు ఎంతటి ఒత్తిడిలో ఉందో అర్థమవుతోంది. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

#### ఇరు జట్ల స్క్వాడ్స్ ఇవే

టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్‌రం (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగీ ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్

# ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జార?ండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జార?ండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జార?ండ్ నిరీ?త 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష్? మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టులేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ



తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు.మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు.దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.

# బాగా ఆడినా సెలెక్ట్ చేయలేదు

### టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్

తాను మెరుగైన ప్రదర్శన చేసినా భారత సెలెక్టర్లు పట్టించుకోలేదని టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అన్నాడు. ఆ సమయంలో కాస్త బాధపడినా.. తనకు తాను సర్ది చెప్పుకున్నానని తెలిపాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025ని ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ఇషాన్ కిషన్.. ఫలితం ఆశించకుండా తన ప్రయత్నం తాను చేస్తున్నానని తెలిపాడు. ఈ విజయం తన జీవితంలో మరిచిపోలేని అదుతమైన క్షణమని చెప్పుకొచ్చాడు. 'నేను భారత జట్టుకు ఎంపిక కానప్పుడు చాలా బాధపడ్డాను. ఎందుకంటే నేను బాగా రాణించినా.. నాకు అవకాశం దక్కలేదు. ఇంకా నేను మెరుగ్గా ఆడలేమోనని నాకు నేను చెప్పుకున్నాను. బహుశా జట్టును గెలిపించాలేమో.. సమష్టిగా రాణించాలేమోనని భావించాను. ఇలాంటి పరిస్థితుల్లో నిరాశకు గురవ్వకుండా చూసుకోవడం కీలకం. కుర్రాళ్లకు నేను ఇచ్చే సలహా కూడా ఇదే. నిరాశ ఎప్పుడూ మిమ్మల్ని ఒక అడుగు వెనక్కి నెట్టేస్తుంది. నిరాశకు లోనవ్వకుండా మరింత కష్టపడేందుకు ప్రయత్నించాలి. మీపై మీకు నమ్మకం ఉండాలి. లక్ష్యంపై ఫోకస్ పెట్టాలి.చాలా సార్లు అవకాశం దక్కుతుందని చూస్తారు. కానీ జట్టులో మీ పేరు కనిపించదు. అలాంటి సమయంలో బాధ కలుగుతుంది. నేనైతే అలాంటి స్థితిలో లేను. నేను ఫలితాన్ని పట్టించుకోవడం లేదు. అత్యుత్తమ ప్రదర్శన చేయడంపైనే ఫోకస్ పెట్టాను.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజయం నా జీవితంలోనే మరిచిపోలేని క్షణం. ఎందుకంటే నా కెప్టెన్సీలో ఎప్పుడూ దేశవాళీ టోర్నీ గెలవలేదు. ఇది మనల్ని మనం నిరూపించుకోవాల్సిన సమయం. కొన్నిసార్లు మనల్ని మనం సందేహించునే పరిస్థితులు ఎదురవుతాయి. కానీ ఇలాంటి విజయాలు సాధించినప్పుడు అవన్నీ మరిచిపోతాం. మీ సామర్థ్యం ఏంటో.. మీ ఆటలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో, ఆటను ఎలా మలుపు తిప్పాలో అర్థమవుతుంది. ఈ విజయంతో నాపై నాకు నమ్మకం పెరిగింది. ముఖ్యంగా నా బ్యాటింగ్‌పై మరింత విశ్వాసం ఏర్పడింది.'అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు.

.............

pri

RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com